17వ

# సూర్య

ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా

శుక్రవారం,16 ఫిబ్రవరి 2024




# విద్యతోనే లక్ష్యాలు సాధించవచ్చు



### మాజీ డిప్యూటీ సిఎం ఆళ్ల నాని,ఎమ్మెల్యే డిఎన్ఆర్,ఎమ్మెల్సీ జయ మంగళ

**కలిదిండి,మేజర్‌న్యూస్ :** విద్యార్థులు విద్యతోనే అనుకున్న లక్ష్యాలను సాధించి మంచి భవిష్యత్తును పొందగలరని మాజీ ఉపముఖ్యమంత్రి ఆళ్ల.నాని విద్యార్థులకు సూచించారు గురువారం మండలంలోని వెంకటాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రారంభోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే దూలం.నాగేశ్వరరావు ఎమ్మెల్సీ జయ మంగళ వెంకటరమణతో కలిసి రిబ్బన్ కట్ చేసి శిలాఫలకం ఆవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యార్థం రూ 8 కోట్లతో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులు ఉన్నతంగా చదువుకొని తమ కలలను సాకారం చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బొర్రా సత్యవతి, ఎంపీటీసీలు చందన ఉమామహేశ్వరరావు, రామిశెట్టి సత్యనారాయణ,అడవి వెంకట కృష్ణమోహన్, ఏఎంసీ చైర్మన్ కొల్లాటి. సత్యనారాయణ, వైస్ ఎంపీపీలు కనకదుర్గా రాణి,నాగలక్ష్మి,మాజీఏఎంసి వైస్ చైర్మన్ పాము.రవికుమార్ క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి.శ్రీదేవి, బాబీరాజు మండల పార్టీ అధ్యక్షులు తిరుమాని.రమేష్ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌తో సమగ్ర శిక్ష అభియాన్ పిఓ భేటీ



**ఏలూరు, మేజర్ న్యూస్:** డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి పొంది ఏలూరు జిల్లా సమగ్ర శిక్ష అభియాన్ పీఓగా నియమింపబడిన బి.సోమశేఖర్ గురువారం జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ వారిని మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.అనంతరం ఎస్ ఎస్ ఎ పి వో గా భాద్యతలు చేపట్టారు.

## నేడు ప్రభుత్వ ఉద్యోగుల గ్రీవెన్స్ : జిల్లా కలెక్టర్



**భీమవరం,మేజర్‌న్యూస్ :** కలెక్టరేట్‌లో స్పందన సమావేశ మందిరంలో రేపు శుక్రవారం 10:30 గంటలకు ఉద్యోగుల గ్రీవెన్స్ ప్రారంభమ వుతుంద న్నారు. ఉద్యోగులు ఎవరైనా తమ సమస్యలు చెప్పుకోవచ్చ న్నారు. గ్రీవెన్స్ సెల్‌కు వెళ్లదల చిన ఉద్యోగులకు అధికారులు అనుమతులు ఇవ్వాలన్నారు. జిల్లా అధికారులంతా అందుబాటులో ఉండాలని ఆదేశించినట్లు తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేస్తున్నఉద్యోగులంతాఈఅవకాశాన్నిసద్వినియోగం చేసుకోవాల ని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి ఆ ప్రకటనలో కోరారు.

## యువకుని మృతిపై కేసు నమోదు

**టి.నరసాపురం,మేజర్‌న్యూస్ :** విద్యుత్ షాక్‌కు గురై యువకుడు మృతి చెందిన సంఘటన పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐడి దుర్గా మహేశ్వరరావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కామవరపుకోట మండలం వీరభద్రకాలనీకి చెందిన బుంగా రవి కుమారుడు సాయి (21) ఇంటర్ చదివి మానేసి ప్రస్తుతం కరెంటు పనులకు వెళుతున్నాడు. ఈ నేపథ్యంలో ఈ నెల 7వ తేదీన టి నరసాపురం మండలం మక్కినవారి గూడెంలో సుమారు 4.30 సమయంలో గ్రామంలోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద కరెంట్ పని చేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి క్రిందపడిపోయాడు. యువకుని బంధువులు విజయవాడ ఆంధ్రా ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ ఈనెల 14వతేదీన బుధవారం మధ్యాహ్నం మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## సేవాలాల్ జయంతిని సెలవుదినంగా ప్రకటించాలి



**టి.నరసాపురం,మేజర్‌న్యూస్ :** లంబాడీల ఆరాధ్య దైవంగా భావించే సేవాలాల్ జయంతిని ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించాలని బంజారా బజరంగీ బేరి కమిటీ సభ్యులు భూక్యా వేణుగోపాల్ నాయక్ డిమాండ్ చేశారు.టి.నరసాపురం పంచాయితీలోని కృష్ణాపురం గ్రామంలో లంబాడీల సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకలు బంజారా బజరంగీ బేరి కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు.

ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించి వృద్ధులకు పాలు రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లా డుతూ లంబాడీ తండాలను ప్రత్యేక పంచాయతీగా గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో భూక్యా భిగ నాథం, తేజావత్ బాలాజీ,జరబల చిన్ని,భూక్యా దుర్గారావు పాల్గొన్నారు.

# వాలంటీర్ వ్యవస్థ ప్రపంచానికే ఆదర్శం





**– జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ప్రజలతో మమేకమై సేవలందించే 'వాలంటీర్ వ్యవస్థ' ప్రపంచానికే ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ అన్నారు. జిల్లాలో ఉత్తమ సేవలందించిన వాలంటీర్లకు స్థానిక కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశపు హాలులో గురువారం 'వాలంటీర్లకు అభినందన' కార్యక్రమం ద్వారా సేవా మిత్ర,సేవారత్న, సేవా వజ్ర అవార్డులకు ఎంపికైన వాలంటీర్లకుదుశ్శాలువా,మెడల్, ప్రశంసాపత్రం, నగదుబహుమతితో ఘనంగా సత్కరించారు.గుంటూరు జిల్లా నుండి రాష్ట్ర ముఖమంత్రి 'వాలంటీర్లకు అభినందన' కార్యక్రమమును ప్రత్యక్ష ప్రసారం ద్వారా సభికులు వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ప్రభుత్వ సేవలను ప్రజల ఇంటివద్దకు అందిస్తూ, ప్రజల జీవితాలలో ఒక భాగమైన వాలంటీర్ వ్యవస్థ ను ప్రపంచంలోనే మొదటి సారిగా మన రాష్ట్రంలో ప్రవేశ పెట్టారని, వాలంటీర్ వ్యవస్థ ఇతర రాష్ట్రాలకు ఆదర్శనీయంగా నిలిచిందన్నారు. కోవిడ్ సమయంలోను, ఫీవర్ సర్వే, గోదావరి వరదల సమయంలో వాలంటీర్లు ప్రజలకు చేసిన సేవలు నిరుపమానవైనవని కలెక్టర్ కొనియాడారు. అనంతరం ప్రజలకు సంక్షేమ పథకాల అమలులో ఉత్తమ సేవలందించిన వాలంటీర్లలో సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర అవార్డులకు ఎంపికైన వాలంటీర్లకు దుశ్శాలువా, మెడల్, ప్రశంసాపత్రం, నగదు బహుమతితో కలెక్టర్ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి పుష్పమణి,జిల్లా పంచాయతీ అధికారి తూతిక విశ్వనాథ్ శ్రీనివాస్, డిఆర్‌డిఏ పీడీఆర్. విజయ రాజు,డిఎల్‌డిఓ విజయలక్ష్మి, బిసి కార్పొరేషన్ ఈడీ పుష్పలత జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఆర్.నాగరాణి, ప్రభృతులు పాల్గొన్నారు. కార్యక్రమం ఆద్యంతం ఆర్టీసీ పీఆర్ ఓ నరసింహం చేసిన వ్యాఖ్యానం సభికులను ఆకట్టుకుంది.

# దాతలు సహకరిస్తే మెరుగైన క్రీడా సదుపాయాలు

**–డాక్టర్.పి.ఎల్.వి.ప్రసాద్ స్పోర్ట్స్ అరీనా ప్రారంభోత్సవంలో 'కొట్టు'**



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** ఔత్సాహికులైన దాతలు మరింత మంది ముందుకు వస్తే వారి సహకారంతో తాడేపల్లిగూడెంలో మరింత మెరుగైన క్రీడా సదుపాయాలను సమకూర్చు కోవచ్చునని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. డాక్టర్ ప్రసాద్ హాస్పిటల్స్ ప్రక్కన నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ పిఎల్‌వి ప్రసాద్ మున్సిపల్ స్పోర్ట్స్ అరీనాను గురువారం మంత్రి కొట్టు ప్రారంభించారు. అత్యంత ఆధునిక సదుపాయాలతో ఈ ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన షటిల్ బ్యాట్మెంటన్ కోర్టులు 3,మొదటి అంతస్తులో ఏర్పాటు చేసిన జిమ్‌ను మంత్రి కొట్టుతో పాటు అతిథులు చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాడేపల్లి గూడెంలో ఇండోర్ స్టేడియం లేదనే కొరత దీనితో తీరుతుంది అన్నారు. ప్రజా వైద్యుడిగా పేరుపొందిన డాక్టర్ పిఎల్‌వి ప్రసాద్ పేరు మీద ఇది ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. డబ్బుతో నిమిత్తం లేకుండా వైద్య సేవలు అందించిన ఉదార స్వభావం డాక్టర్ ప్రసాద్ సొంతమన్నారు. షటిల్ బ్యాట్మెంటన్ క్రీడపై తనకు ఎంతో ఆసక్తి ఉందన్నారు. క్రీడల ద్వారా ఫిజికల్ ఫిట్నెస్ పొందవచ్చన్నారు. ఫుడ్ ఫ్యాట్స్ అధినేత ఓపి గోయంకా,ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ జిఆర్ రెడ్డి,ప్రముఖ పారిశ్రామికవేత్త నంద్యాల కృష్ణమూర్తి, ప్రెసిడెంట్ డాక్టర్ పి.శోభారాణి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ డాక్టర్ జి.శ్రీనివాస్,ట్రెజరర్ డాక్టర్ పి.విజయవర్మ,ఇందుకూరి సూర్యనారాయణ రాజు (చంటి), పసుపులేటి వెంకట రామారావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, సిజిఎఫ్ కమిటీ మెంబర్ కర్రీ భాస్కరరావు, ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ కొలుకులూరి ధర్మరాజు,మున్సిపల్ కమిషనర్ డాక్టర్ అనపర్తి శామ్యూల్, ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్ కుమార్, విజయవాడ కనకదుర్గమ్మ దేవస్థానం ట్రస్ట్ బోర్డు ప్రత్యేక ఆహ్వానితులు చెన్న జనార్దన్ రావు, మాజీ వైస్ చైర్మన్ నాగబాబు, కిలాడి ప్రసాద్, బిజెపి నాయకులు నరిసే సోమేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ పచ్చమట్ల సావిత్రి, సగర కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ కర్నాటి కన్నయ్య, ఆర్యవైశ్య సంఘం పూర్వాధ్యక్షులు మండవల్లి చెన్నా నాగేంద్రరావు, మండ బ్రహ్మాజీ, రమణ రావు,ప్రముఖ న్యాయవాది మాకా శ్రీనివాసరావు, సంఖ్యలో పాల్గొన్నారు.

# 30 ఏళ్ల వరకు పట్టణంలో మంచినీటి సమస్య ఉండదు

**ప్రభుత్వవిప్ ముదునూరి**

**నరసాపురం, మేజర్ న్యూస్ :** పట్టణంలో మంచి నీటీ చెరువు అభివృద్ధి చేసి మరో 30 సంవత్సరములకు వరకు త్రాగునీటి సమస్యలు లేకుండా చర్యలు చేపడుతున్నామని రాష్ట్ర ప్రభుత్వం చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు.పురపాలక సంఘం 6,వార్డు గంటాలమ్మ గుడి వద్ద రూ:15, లక్షలు గడప గడపకు మన ప్రభుత్వం నిధులుతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ భవనమును, 24, వ వార్డ్ కప్పల పేటలో రూ:6లక్షలుతో అభివృద్ధి చేసిన డిఎల్‌డివో కార్యాలయమును గురువారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా నూతనంగా ప్రారంభించిన కమ్యూనిటీ హాలులో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ చిన్న చిన్న శుభకార్యలు చేసుకొనుటకు వార్డులోని ప్రజలుకు కమ్యూనిటీ హాల్ ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. కమ్యూనిటీ హాల్ చుట్టూ ప్రహరీ నిర్మాణము మౌలిక సదుపాయాలు కొరకు నిధులు మంజూరు చేస్తానని ఆయన అన్నారు. ఐదు సంవత్సరాలు కాలంలో వార్డులో రూ:60 లక్షలు అభివృద్ధి పనులు చేసుకోవడం జరిగిందని ఆయన అన్నారు. వార్డులో తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందిస్తున్నామని ఆయన అన్నారు. పట్టణంలో త్రాగునీటి సమస్య అధిగమించుట కొరకు మంచినీటి చెరువును అభివృద్ధి చేయటం జరుగుతుందని ఆయన అన్నారు. చిన్న మామిడిపల్లి, పీచు పాలెం, మాధవాయిపాలెంలో ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మాణము చేసి మరో 30 సంవత్సరములు వరకు పట్టణంలో మంచినీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టామని ఆయన అన్నారు. ఈ వార్డులో ఉన్న టైలర్ ఉన్నత పాఠశాలను ప్రభుత్వంలో



విలీనం చేసి ప్రభుత్వ జూనియర్ కాలేజీ, హైస్కూల్ గా భవిష్యత్తులో ఆధునికరించడం జరుగుతుందని ఆయన అన్నారు. రైతు బజార్ ను మోడ్రన్ రైతు బజార్ తీర్చిదిద్ది కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయడం జరిగిందని ఆయన అన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన నాటి నుండి చేస్తున్న మంచి పనులును ప్రజల ముందుకు వెళ్లి గర్వంగా చెప్పగలుగు తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ, కమిషనర్ డా: కె వెంకటేశ్వరరావు, డిఎల్‌డిఓ కె సిహెచ్ అప్పారావు, జెడ్పిటిసి బొక్క రాధాకృష్ణ కౌన్సిలర్లు పతివాడ పద్మ, కావలి రామ సీత, సోమరాజు దుర్గ భవాని, సిర్ర కాంతమ్మ, జిల్లెల్ల దిలీప్, సచివాలయం కన్వీనర్ గోరు సత్తిబాబు, మెర్లిన్, మల్లాడి బుజ్జి, కావాలి నాని, దొంగ మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపారాలు మరింత అభివృద్ధి చెందాలి

**ప్రభుత్వ విప్ ముదునూరి**



**నరసాపురం, మేజర్‌న్యూస్ :** ఇచ్చిన మాట ప్రకారం మీ షాపులను మీకే కేటాయించాం,నూతన షాప్ లలో మీ వ్యాపారాలు మరింత అభివృద్ధి చెందాలిఅని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్విప్ ముదునూరి ప్రసాద రాజు అన్నారు. గురువారం ఫిష్ మార్కెట్‌లోని వ్యాపారస్తులు స్థానిక పార్టీ కార్యాలయం చేరుకుని ముదునూరుకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమొత్తం 20 షాప్‌లు పాతవారికే కే కేటాయించామని,మత్స్యకారులు, పేద,బడుగు, బలహీన వర్గాల వారికి సుమారుగా 6000 రూ పాటతో షాప్ లను ఇవ్వడం జరిగిందన్నారు.వ్యాపార కార్యకలాపాలకు అవసరమైన మౌలిక సదుపాయాలన్నిటిని కల్పిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణ పనులు పరిశీలించిన ఉంగరాల



**నరసాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** మండలంలోనివేములదేవి వెస్ట్ పంచాయతీలో స్మశాన వాటికకు నిర్మిస్తున్న సిమెంటు రోడ్డు పనులను మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఉంగరాల రమేష్ నాయుడుగురువారం పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతులు ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఈ గ్రామంలో స్మశాన వాటికకు వెళ్లే దారి లేదని ముదునూరి దృష్టికి తీసుకు వెళ్ళగానే మండల పరిషత్ సాధారణ నిధుల నుండి వెంటనే రోడ్డు నిర్మించాలని ఆదేశించినట్లు తెలిపారు. నిర్మాణం పనులు పారదర్శకంగా జరగాలని రమేష్ నాయుడు అన్నారు. తొమ్మిది లక్షలతో రోడ్డు నిర్మిస్తున్నట్లు తెలిపారు. పనులనుసెక్రటేరియట్ సిబ్బంది పర్యవేక్షిస్తున్నారు.

### కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను

## తీర్చిదిద్దిన ఘనత వైసిపిదే

**– ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ**





**ముదినేపల్లి, మేజర్ న్యూస్ :** కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దిన ఘనత వైసీపీకే చెందుతుందని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ పేర్కొన్నారు.మండలంలోని వడాలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి ప్రభుదాస్ , విద్యా కమిటీ చైర్పర్సన్ పల్లి ఉమామహేశ్వరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ మాట్లాడుతూ కోట్లాది రూపాయలతో నాడు నేడు పథకం ద్వారా పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం ,అమ్మఒడి, విద్యా కానుక, విద్యా దీవెన లాంటి ప్రతిష్టాత్మక పథకాలతో విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఈ అవకాశాలను విద్యార్థులంతా సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు.విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు , నాటికలు అలరించాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మరీదు దుర్గశ్రీహనుమంతు, జడ్పిటిసి ఈడే వెంకటేశ్వరమ్మ వెంకటేశ్వరరావు , ఎంపీటీసీ పల్లి శ్రీదేవి శ్రీధర్ , మద్రివాడ వీరారెడ్డి,బత్తిన కిషోర్,ఉపాధ్యాయులు సిహెచ్ నాగమల్లేశ్వరరావు , బిఎస్ ప్రకాష్ , ఎన్ వాసవి ,పి.రంగబాబు,విద్యార్థినీ విద్యార్థులు ,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఏటిగట్టు పనుల్లో అవినీతి వల్లే విచారణ చేయటంలేదు

**మాజీ ఎమ్మెల్యే బండారు**

**నరసాపురం, మేజర్‌న్యూస్:**ఏటిగట్టు పనుల్లో అవినీతి జరిగిందని తెలిసే విచారణకు అధికారులు ముందుకు రావటం లేదని మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు అన్నారు. గురువారం పట్టణంలో నాలుగో పర్యాయం కూలిన గోదావరి ఏటిగట్టు ను పరిశీలించారు.ఈ సందర్భంగా మాధవ నాయుడు మాట్లాడుతూ గోదావరి ఏటిగట్టు పనుల్లో నాణ్యత లోపం కారణంగా ప్రారంభించిన ఆరునెలలు వ్యవధిలో నాలుగు సార్లు ఏటిగట్టు జారిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ప్రసాదరాజు బినామీ పేర్లతో పనులు చేస్తున్నారని అన్నారు. ఏటీగట్టు పనులలో నాణ్యత లోపించి, అవినీతి జరగడంతో అధికారులు విచారణ చేయడం లేదన్నారు.

ఉన్నత స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పనులు పరిశీలించి కూడా రాజకీయ ఒత్తిడ్లకు వంత పాడుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ప్రసాదరాజు చెప్పినట్లు ఉన్నత అధికారులు స్క్రిప్ట్ మాట్లాడం విడ్డూరంగా ఉందని మాధవ నాయుడు అన్నారు. సాధారణ పరిస్థితిలో గట్టు రక్షణ లేకపోతే రాబోయే వర్షాకాలం, వరదల సమయంలో ఏటి గట్టు పరిస్థితి కి ఏ సమయానికి ఏ ప్రమాదం వస్తుందోనని స్థానిక ప్రజలకు కంటి మీద నిద్ర లేకుండా చేస్తున్నారని అన్నారు. అవినీతి ఎమ్మెల్యే కు అధికారులు కొమ్ము కాస్తే భవిష్యత్తులో సంభవించే విపత్తు లకు ప్రజల ప్రాణాలను పణంగా పెట్టవలసి వస్తుందని అన్నారు. ఇంకో నెల రోజుల్లో స్థానిక ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు తన సొంత ఊరికి వెళ్ళిపోతారని అన్నారు. ఈ అవినీతి పనుల వల్ల భవిష్యత్ లో మా నరసాపురం ప్రజలకు ఏమైనా జరిగితే బాధ్యత ఎవరు



వహిస్తారని అధికారులను ప్రశ్నించారు. ఏటిగట్టు పనుల'పై రిటైర్డ్ హైకోర్టు జడ్జితో విచారణకు ఆదేశించాలని మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు డిమాండ్ చేశారు. ఇప్పటికయినా ఉన్నత అధికారులు బాధ్యత వహించి నాణ్యత తో పనులు పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి చిటికెల రామ్మోహనరావు, పొనమండ నాగేశ్వరరావు, మొగల్తూరు మాజీ వైస్ ఎంపీపీ ఆంద్రాజు రామన్న, తంగెళ్ళ నాగేశ్వరరావు, చెంపాటి సత్యనారాయణ రాజు, రేవు ప్రభుదాస్, కొండేటి శ్రీను, మంద్రు హేమలత, చాగంటి సురేష్, మల్లి, చాగంటి ఆనంద్, అడిదెల డానియల్, రెడ్డిం శ్రీను, కొల్లటి హరికృష్ణ, కవురు రంగ, గాడి శివ గౌరీ, పులపర్తి సతీష్, శ్రీధర్, చింతా దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏటిగట్టు ఆధునీకరణ పనులు శాశ్వత నిర్మాణాలు

## ప్రభుత్వ విప్ ముదునూరి



**నర్సాపురం, మేజర్‌న్యూస్ :**పట్టణంలోని పొన్నపల్లి ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న ఏటిగట్టు కృంగిన ప్రాంతాన్ని గురువారం రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ముదునూరి ప్రసాదరాజు పరిశీలించా రు.ఈ సందర్భంగా ముదునూరి మాట్లాడుతూ గోదావరి ఏటు గట్టు పనులు తాత్కాలికంగా చేసేవి కావు శాశ్వత నిర్మాణాలని ఆయన పేర్కొన్నారు.దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఏటిగట్టు పనులను ఆధునికరించడం జరిగిందని ఆయన అన్నారు. అదే వరవడిని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కొనసాగి స్తున్నారని చెప్పారు .పట్టణంలోని మాధవాయిపాలె ప్రాంతంలో గోదావరి నది ఒంపు తిరగడం వలననదీ ప్రవాహం సూటిగావచ్చి నిర్మాణంలో ఉన్న ఏటుగట్టును తాకటం వలన గట్టు నదిలోకి జారటం జరుగుతుందని అన్నారు.ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి చెప్పగా స్పందించినా ఆయన గట్టు శాశ్వత పటిష్టంగా నిర్మాణము చేయుటకు నిధులు మంజూరు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఏటిగట్టు నిర్మాణ పనుల్లో అవినీతి జరిగిందంటూ ప్రతిపక్షాలు ప్రచారం చేయడం తగదన్నారు. ఈ విషయంలో దుష్ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని ఆయన సూచించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహకారంతో మరిన్ని నిధులు తీసుకొచ్చి ఏటుగట్టు పటిష్టంగా శాశ్వతముగా నిర్మాణమును చేస్తామని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. ఆయన వెంట మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ, స్థానిక కౌన్సిలర్లు తదితరులు ఉన్నారు.

# ఘనంగా సాయి ఆశ్రమం వార్షికోత్సవ వేడుకలు



**పెదవేగి,మేజర్ న్యూస్:** పెదవేగి మండలం లక్ష్మీపురం గార్డెన్స్‌లో గల శ్రీ శిరిడి సాయిబాబా సేవాశ్రమము నందు వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ప్రతిరోజు బాబా వారికి కాకాడ హారతి, సుప్రభాతము, అభిషేకములు నిర్వహించడంతోపాటు బాబా వారు రోజుకొక అలంకారంలో భక్తులకు దర్శనము ఇస్తున్నారు. ఆఖరి రోజు గురువారం అనగా ఈరోజు బాబా వారికి పుష్పాభిషేకము నిర్వహించారు. ఈరోజు ఉదయం నాలుగున్నర గంటల నుండి ఐదు కోట్ల శ్రీ సాయి నామములు గల సాయి కోటి పుస్తకములను భక్తుల చేతుల మీదుగా సాయి వరలక్ష్మి 100 అడుగుల ఎత్తు గల సాయి కోటి మహాస్తూపం లో నిక్షిప్తము చేయడము ఈరోజు యొక్క ప్రత్యేకత అని నిర్వహకులు తెలిపారు.

# సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగుల నిరసనలు



**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఏపీ ఎన్జీవోస్ మండవల్లి యూనిట్ అధ్యక్షులు ఎం.వి సుబ్బారావు డిమాండ్ చేశారు. ఏపీ ఎన్జీవోస్ ఈస్ట్ కృష్ణ అధ్యక్షులు ఉల్లి కృష్ణ పిలుపుమేరకు ముదినేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఉద్యోగులు భోజన విరామ సమయంలో నల్ల రిబ్బన్లను ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తమకు రావలసిన రెండు డి ఏ లు , మధ్యంతర భృతి 30 శాతం , పిఎఫ్ బకాయిలు విడుదల చేయాలని ఉద్యోగ , ఉపాధ్యాయ, కార్మిక , పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది ఏవో రమణబాబు , సీనియర్ అసిస్టెంట్ ఎం నాగేశ్వరరావు ,డిడాని,ఎంఈఓ కార్యాలయం,ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడాకారులకు అభినందనలు



– ఆడుదాం–ఆంధ్ర పోటీల్లో

## ఏలూరు జిల్లా ఖ్యాతి నిలబెట్టిన వారికి ప్రశంసలు

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు ఇండోర్ స్టేడియంలో షటిల్ బ్యాడ్మింటెన్ కోర్టు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం కోటి రూపాయలు విడుదల చేయనున్నదని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ చెప్పారు.ఆడుదాం–ఆంధ్ర క్రీడా టోర్నమెంట్ లో క్రికెట్, బ్యాడ్మింటెన్ పోటిల్లో ప్రధమస్థానం పొందిన విజేతలను స్థానిక గోదావరి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ సత్కరించి అభినందించారు.జిల్లా బ్యాడ్మింటెన్‌లో ఆడుదాం ఆంధ్రా రాష్ట్ర స్థాయి పోటిలో ప్రధమ స్థానం పొందడం అభినందనీయమని,ఈ విషయంపై రాష్ట్ర స్పోర్ట్స్ కార్యదర్శితో తాము సంప్రదించగా ఇండోర్ స్టేడియంలో కూలిపోయిన బ్యాడ్మింటెన్ కోర్టు తిరిగి పునరుద్ధరణకు కోటి రూపాయలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారన్నారు. దీనికి అధనంగా జిల్లాస్థాయిలో మరిన్ని నిధులు సమకూర్చి బ్యాడ్మింటెన్ కోర్టు నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. మనజిల్లా క్రీడాకారులు ఆడిన క్రికెట్ టోర్నమెంట్‌ను స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ తిలకించి ప్రత్యేకంగా అభినందించారన్నారు. ఈ టోర్నమెంట్ లో పాల్గొన్న క్రికెటర్ ఐపిఎల్ కు ఎంపిక కావడం మరింత అభినందనీయమన్నారు. క్రికెట్ టోర్నమెంట్‌లో మొదటిస్థానం పొంది రూ.5 లక్షలు, బ్యాడ్మింటెన్‌లో మొదటి స్థానం పొంది రూ.3 లక్షలు, నగదుతోపాటు విజేతలుషీల్డ్,కప్‌లనుపొందడం అభినందనీయమ న్నారు. అదే విధంగా బ్యాడ్మింటెన్ క్రీడాకారుడు వంశీకృష్ణరాజు ఉత్తమ క్రీడాకారుడిగా ఎంపికకావడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కలవకొల్లు సాంబ,ఐటిడిఎ పివో యం. సూర్యతేజ,జిల్లా రెవిన్యూ అధికారి డి.పుష్పమణి,డిపిఓ తూతిక శ్రీనివాస్ విశ్వనాథ్, డిఎస్ డిఓ బి. శ్రీనివాసరావు,పలువురు క్రీడా కోచ్ లు,పిఇటిలు,క్రీడాకారులు పాల్గొన్నారు.

# నూతన గజస్తంభ ప్రారంభోత్సవం



పెంటపాడు, మేజర్‌న్యూస్ : పెంటపాడు మండలం కస్పా పెంటపాడు గ్రామపంచాయతీ ముక్తేపురం గ్రామంలోన రామాలయంలో నూతన గజస్తంభ ప్రారంభోత్సవం జరిగింది. పెద్ద సంఖ్యలో తెలుగుదేశం శ్రేణులు నాయకులు భక్తులు పాల్గొన్నారు.కటారి గంగాజలం నాగ మణి వారి కుమారుడు కటారి హరికృష్ణ తరుణి దంపతుల చేత కార్య క్రమం చేయబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాడేప ల్లిగూడెం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ వలవల బాబ్జి పెంటపాడు మం డలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కిలపర్తి వెంకట్రావు తాడేపలి ్లగూడెం నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు గంధం సతీష్ పెంట్లమ్మ తల్లి ఆలయ కమిటీ చైర్మన్ పంతం శేఖర్ మల్లెల ప్రసాద్, చోడగిరి వెంకటేశులు, ఇమ్మంది లక్ష్మయ్య, కటారి పెద్ద పెంటయ్య, కటారి పెద్దబ్బులు, తోటబాబి, కటారి సత్తయ్య, మరియు గ్రామ ప్రజలు భక్తులు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది .

## నేడు పట్టణములో మంచినీటి సరఫరా నిలుపుదల



నరసాపురం,మేజర్‌న్యూస్: పురపాలక సంఘము ప్రధాన రక్షిత మంచినీటి సరఫరా విభాగంలోని వాటర్ క్లారిఫ్లోక్యులేటర్ క్లీనింగ్ కారణంగా శుక్రవారం సాయంత్రం పట్టణం అంతా మంచినీటి సరఫరా చేయటానికి ఆటంకం కలుగుతుంది మున్సిపల్ కమీషనర్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు తెలిపారు.శనివారం ఉదయం నుంచి యధావిధిగా మంచినీటి సరఫరా జరుగుతుందని పట్టణ ప్రజలు సహకరించవలసిందిగా కమిషనర్ కోరారు.

## షిరిడి సాయిబాబా మందిరం 5వ వార్షికోత్సవంలో పాల్గొన్న టీడీపీ నేత బాబ్జి



**పెంటపాడు,మేజర్‌న్యూస్ :** పెంటపాడు మండలం, రాచర్ల గ్రామంలో షిరిడి సాయిబాబా వారి మందిరం 5వ వార్షికోత్సవం సదర్భంగా బాబాని దర్శించుకున్న తాడేపల్లిగూడెం నియోజకవర్గం ఇంచార్జ్ వలవల మల్లిఖార్జున రావు (బాబ్జి), ఏరుబండి సతీష్,ముప్పిడి రమేష్, మార్లపుడి మహేష్, ఆలయ కమిటీ కొండరెడ్డి బద్రి నారాయణ, మళ్ళిన కృష్ణారావు, బేతినగిరి,కొండరెడ్డి వీర వెంకటాశ్వరావు, పాలకుర్తి సీతారామయ్య, రాచర్ల గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కొండరెడ్డి సురేష్, కొండరెడ్డి రామకృష్ణ, కొయ్యలమూడి శివానందం, చింతల విశ్వనాథం.

## జనసేన సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకు వెళుతున్న సమన్వయకర్త బివి రావు



**కలిదిండి, మేజర్‌న్యూస్ :** కలిదిండి మండలం కాళ్ల పాలెం ,ఆరుతెగలపాడు, చింతలమోరు గ్రామాలలో బి వి రావు జనసేన జనభేరి పాదయాత్రలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకుని జనసేన పార్టీ సిద్ధాంతాలను, పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజలలోకి తీసుకుని వెళ్లి జనసేన–టిడిపిఉమ్మడి మేనిఫెస్టోని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ప్రజలు గ్రామంలో ఉన్న పలు సమస్యలను బీవీ రావు దృష్టికి తీసుకువచ్చారు. బి వి రావు గ్రామంలో సమస్యలన్నిటిని నెరవేర్చి ఉమ్మడి మేనిఫెస్టోలో ఉన్నటువంటి హామీ అన్ని నెరవేరుస్తామని గ్రామస్తులకు వాగ్దానం చేశారు. గ్రామ సర్పంచ్ పేటేటి కనక లింగేశ్వర రావు– స్వర్ణకుమారి ల సమక్షంలో బీవీ రావు ఆధ్వర్యంలో దాదాపు 20 కుటుంబాలను జనసేన పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ముదినేపల్లి మండల జనసేన గౌరవాధ్యక్షులు పోకల దేవేంద్ర గోపాలకృష్ణ,నియోజకవర్గ సీనియర్ నాయకులు కోట విప్లవవర ప్రసాద్, మోరు విజయరామరాజు, నాగనబోయిన విజయ్ కుమార్, తణుకుల రవితేజ, మరియు గ్రామ జనసేన టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసిపి లీగల్ సెల్ రాష్ట్ర కమిటీలో చిన్నం, తోట నియమాకం




**ఏలూరు,మేజర్‌న్యూస్ :** వైఎస్ఆర్‌సిపి లీగల్ సెల్ రాష్ర కార్యదర్శిగా సీనియర్ న్యాయవాది చిన్నం సుధీర్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా తోట సుధీర్ నియమితు లయ్యారు. వీరి నియా మకం పట్ల పి.పి.కోనె సీతారామ్,అడిషనల్ పి.పి.లు ఆచంట వెంకటేశ్వరరావు,డి.వి.రామాంజనేయులు,సి.హెచ్. రాజేంద్ర ప్రసాద్,నిమ్మల రాము,ఆల్తి శ్రీనివాస్,జి.పి బి.జగన్నాథ రెడ్డి, ఏ.జి.పి కె.వి.పి మాధవరావు, వాసుదేవరావు లు, వైసిపి లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు పితాని దుర్గాప్రసాద్ తదితర న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు. వీరి నియమాకానికి సిఫార్సు చేసిన మాజి డిప్యూటీ సిఎం,ఎమ్మెల్యే ఆళ్ళనాని హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. వైసిపి లీగల్ సెల్ మరింత బలోపేతానికి కృషిచేస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో జగన్ ప్రభుత్వం ఏర్పాటు కు శక్తి వంచన లేకుండా కృషిచేస్తామని ప్రకటనలో తెలిపారు. వైసిపి లీగల్ సెల్ రాష్ర అధ్యక్షులుగా నాల్గవసారి నియమితులైన హైకోర్టు సీనియర్ న్యాయవాది,మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ మలసాని మనోహర రెడ్డి అభినందనలు తెలిపారు.

## పాలకొల్లులో టిడిపి,వైసిపి ఎన్నికల జోరు

**పాలకొల్లు, మేజర్‌న్యూస్:** రాబోయే 2024 ఎన్నికలకు అటు టిడిపి ఇటు వైసిపి, కాంగ్రెస్ పార్టీలు ఇంటింటి ప్రచారం జోరుగా సాగిస్తున్నారు, ఇక బిజెపి పార్టీ ఎటూ తేల్చుకోలేక ఇప్పటివరకు పొత్తు ఖరారు కాకపోవడంతో తట్టస్థంగా ఉండిపోయింది, వైసిపి ప్రచారంలో దళిత బడుగు బలహీన వర్గాల కాలనీలో పాలకొల్లు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు రాత్రింబవళ్లు శ్రమిస్తూ ప్రచారం ముమ్మరం చేశారు, తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు నిమ్మల రామానాయుడు బీసీ ఎస్సీ ఓట్ల కోసం శ్రమిస్తూ అనేక విధాలుగా రకరకాల వినూత్న రీతిలో వారికి చేరువ కావడానికి అనేకరకాలుగాశ్రమిస్తున్నారు,పాత పరిచయా లతో రామానాయుడు నియోజకవర్గంలో పావులు కదుపుతున్నారు, వైసిపి ఇప్పటివరకు ప్రజలు పొందిన లబ్ధిలా కోసం ప్రచారం చేస్తూ ముందుకు వెళుతున్నారు, రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లో కల్లా పాలకొల్లు ప్రధానమైనది గుడాల గోపి ఆర్థిక పరిపుష్టి గల వ్యక్తిగా అధిష్టానం ఆయనను నియమించింది, రాజకీయాలకు కొత్తయినా ప్రతి ఒక్క సామాన్య మధ్యతరగతి ఎస్సీ బీసీ ఓటర్లను కలిసి తనదైన శైలిలో కలిసి ఓట్లను అభ్యర్థించడం ఆసక్తికరంగా మారింది

## సమగ్ర శిక్ష అదనపు పిడి బాధ్యతలు స్వీకరించిన సోమశేఖర్



**ఏలూరు విద్యావిభాగం, మేజర్ న్యూస్:**ఏలూరు జిల్లా డిప్యూటీ కలెక్టర్ హోదాలో సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ గా గురువారం నాడు బి.సోమశేఖర్ బాధ్యతలు స్వీకరించారు. ఏలూరు అర్బన్ మండలం తాసిల్దార్‌గా ఇంతకుముందు విధులు నిర్వహించగా పదోన్నతి పై రావడం జరిగింది.

## శాశ్వత నిత్యా అన్నదాన ట్రస్టుకు విరాళం




**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** చిన్న వెంకన్న ఆలయ శ్రీ ఓకుళ్ళ మాత నిత్యాన్నదాన ట్రస్ట్‌కు ఏలూరు వాస్తవ్యులు పాదుర్తి సుబ్రహ్మణ్యం, విజయలక్ష్మి దంపతులు రూ1లక్ష 1వెయ్యి116 లు విరాళాన్ని ఓకులమాత నిత్యాన్నదాన ట్రస్ట్ కు అందించారు. దేవాలయ ఏఈవో మెట్టుపల్లి దుర్గారావు దాతకు విరాళ పత్రాలను స్వామివారి ప్రసాదాలను అందించి అభినందనలు తెలిపారు.

## జిల్లా కలెక్టర్‌చే సత్కారం పొందిన గ్రామ వాలంటీర్లు




**భీమడోలు, మేజర్ న్యూస్:** సూరప్పగూడెం గ్రామ సచివాలయ వాలంటీర్లు ఇద్దరిలో ఒకరికి ప్రస్తుత సంవత్సరపు సేవా మిత్రతో పాటు గత సంవత్సరపు సేవా రత్న , మరొకరికి సేవా వజ్ర పురస్కారాలు లభించాయని గ్రామపంచాయతీ కార్యదర్శి ముత్తయ్య తెలిపారు. వివిధ పురస్కారాలతో ఎంపికైన సచివాలయ వాలంటీర్లను ఏలూరులో గురువారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ సత్కరించారు. నగదు పురస్కారాలను అందజేశారు. దీనిలో భాగంగా గత సంవత్సరం సేవా రత్నగా ఎంపికై ప్రస్తుత సంవత్సరం సేవా మిత్ర గా ఎంపికైన మునికి రెడ్డి సూర్యకుమారి, ప్రస్తుత సంవత్సరం సేవా వజ్రగా ఎంపికైన వెజ్జు దేవి శివ పార్వతి పురస్కారాలను అందుకున్నారు. ఏలూరులో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు జిల్లా పంచాయతీ అధికారి టి శ్రీనివాస్ విశ్వనాథ్ , డిఆర్.డిఎ. పి డి విజయ రాజు తో పాటు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు .సూరప్పగూడెం గ్రామ సచివాలయం తరపున పురస్కారాలు అందుకున్న వాలంటీర్లను గ్రామ సర్పంచ్ వెజ్జు బాలాజీ నాయుడు ,గ్రామపంచాయతీ కార్యదర్శితో పాటు ఎంపిటిసి. ఇంజేటి జూనియర్, ఎ.ఎం.సి. చైర్ పర్సన్ ఐ.నీలిమ జూనియర్ ,ఇతర ప్రముఖులు అభినందించారు.

## ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన ఐచర్ వాహనం




**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్‌బీ** జీలుగుమిల్లిలోని జగదాంబ సెంటర్లో జాతీయ ప్రధాన రహదారిపై గురువారం రాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. జంగారెడ్డిగూడెం ఆర్టీసి డిపో నుంచి కోయిదా వెళు తున్న బస్సును ఐచర్ వాహనం ఎదురుగా వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఐచర్ వాహనం క్యాబిన్లో డ్రైవర్ ఇరుక్కుపోయి ఆర్తనాదాలు చేయడంతో స్థానికులు, పోలీసులు అతడిని ట్రాక్టర్ సహాయంతో క్యాబిన్‌ను ముందుకు లాగి బయటకు తీసి రక్షించారు. డ్రైవర్ కు గాయాలు కావడంతో వైద్యం కోసం 108 అంబులెన్స్ లో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. బస్సులోని పలువురు ప్రయాణికులకు స్వల్ప గాయాలైనట్లు ప్రయాణికులు, స్థానికులు వెల్లడించారు.

# ఓటర్లలో చైతన్యం కోసం స్వీప్

–జిల్లాలో పోలింగ్ 92 శాతం పెంచే లక్ష్యంగా అవగాహన
–జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లాలో రాబోయే ఎన్నికల్లో అన్ని ప్రాంతాల్లో ఓటింగ్ శాతాన్ని పెంచి ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో, నిర్భ యంగా ఓటు హక్కును వినియోగించుకునేలా రానున్న 45 రోజుల పాటు ముమ్మరంగా స్వీప్ చైతన్య కార్యక్రమాలను నిర్వహించేందుకు కార్యాచరణ సిద్ధం చేశామని జిల్లా కలెక్టర్,జిల్లా ప్రధాన ఎన్నికల అధికారి వె.ప్రసన్న వెంకటేష్ చెప్పారు. స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో గురువారం 'సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోల్ పార్టిసిపేషన్'(ఎస్ఈవివిపి) కార్యకలాపాలు అండఖ స్వీప్ 2024 జిల్లా కార్యాచరణ ప్రణాళిక అమలుపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లాకలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వీప్ కార్యక్రమాలకు సంబంధించి రూపొందించిన యూట్యూబ్, ఇన్ స్ట్రాగ్రామ్ తదితర సోషల్ మీడియా మాధ్యమాలను కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం ఓటర్లను చైతన్యపరిచేందుకు అవగాహన పరిచే పలు గోడపత్రికలను కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ విడుదల చేశారు. అనంతరం కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో ఓటర్ టర్నోవర్ ఇంప్లిమెంటేషన్ ప్లాన్ రూపొందించుకొని దానిని క్షేత్రస్థాయిలో పటిష్టంగా అమలు చేయాలన్నారు. జిల్లాలో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో 90 నుంచి 92 శాతం పోలింగ్ నమోదయ్యే విధంగా అన్ని ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. ఇందుకు పటిష్టమైన ప్రణాళికను రూపొందించిన స్వీప్ నోడల్ అధికారి, డిపివో తూతిక శ్రీనివాస్ విశ్వనాథ్‌ను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. గత ఎన్నికల్లో జిల్లా సగటు ఎన్నికల పోలింగ్ 86 శాతం నమోదైయిందని ఏలూరు అర్బన్ ప్రాంతంలో 69.02 శాతం నమోదయిందన్నారు.ఈ కార్యక్రమంలో ఐటిడిఎ పివోయం.సూర్యతేజ,డిఆర్ డిఏపిడి డా.ఆర్.విజయరాజు,జిల్లా రెవిన్యూ అధికారి డి.పుష్పమణి, జంగారెడ్డిగూడెం ఆర్డిఓ అద్దయ్య, డిఇఓ అబ్రహాం, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎంపిడివోలు, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# బంజారా లంబాడి సుగాలిలకు ప్రత్యేక బడ్జెట్

– వ్యవస్థాపక అధ్యక్షులు నాగేశ్వరావు నాయక్ డిమాండ్



**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్ :** బంజారా లంబాడి సుగాలి లకు ప్రభుత్వాలు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి గోర్ బోలి భాషను రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్లో చేర్చాలని గిరిజన బంజార లంబాడి సుగాలి వ్యవస్థాపక సంఘం అధ్యక్షులు భూక్య నాగేశ్వరరావు నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని కోయ రాజమండ్రి గ్రామంలో సంత్ సెవాలాల్ మహారాజ్ 285 వ జయంతిని గురువారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. నూతనంగా నిర్మించిన సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ట అనంతరం నూతన భవనాన్ని ప్రారంభించారు. గిరిజన బంజార లంబాడి సుగాలి వ్యవస్థాపక సంఘం అధ్యక్షులు భూక్య నాగేశ్వరరావు నాయక్ మాట్లాడుతూ భారతదేశంలోని బంజార లంబాడి సుగాలి వంటి వివిధ పేర్లతో 15 కోట్ల మంది జీవనం సాగిస్తున్నారని అన్నారు. తమ సాంప్రదాయ గోర్ బోలి భాషతో మాట్లాడటం జరుగుతుందన్నారు. గోర్ బోలిని రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్లో చేర్చి అధికారికంగా ప్రకటించాలని నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లంబాడీల జీవితాలను ప్రభావితం చేసిన గొప్ప వ్యక్తి సేవాలాల్ మహారాజని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక కార్యదర్శి బాణావతు బాబురావు నాయక్, మండల వైస్ ఎంపీపీ గుగులోతు మోహనరావు నాయక్, బాణావతు కృష్ణ నాయక్,దుర్గారావు నాయక్ సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.


# చింతమనేనితో మహాసేన రాజేష్ మర్యాద పూర్వక భేటీ

–18న నిడదవోలులో 'దగా పడ్డ దళితుడా.రా.కదలిరా.' మహాసభకు మద్దతు



పెదవేగి,మేజర్‌న్యూస్ : రాష్ట్రంలోని అన్ని వర్గాలను దగా చేసి గద్దె నెక్కిన జగన్ పాలనలో దళితులపై దాడులు మరింతగా పెరిగిపోయాయని, దళితులకు జగన్ తీవ్ర అన్యాయం చేశారని రాష్ట్ర ప్రభుత్వ మాజీ విప్, దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. పెదవేగి మండలం దుగ్గిరాలలోని దెందులూరు నియోజక వర్గ కార్యాలయంలో చింతమనేని ప్రభాకర్ తో దళిత నాయకుడు మహాసేన రాజేష్ గురువారం సాయంత్రం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. వైసిపి పాలనలో రాష్ట్రంలో జరుగుతున్న దళితులపై దాడులు, అన్యాయలు సహా పలు అంశాలపై చర్చించారు. ఈనెల 18వ తేదీన నిడదవోలు అంబేద్కర్ మల్టీ పర్పస్ భవనంలో మహాసేన రాజేష్ ఆధ్వర్యంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా స్థాయిలో జరగనున్న "దగా పడ్డ దళితుడా..రా..కదలిరా..." కార్యక్రమాన్ని విజయవంతం చేయటంలో ముఖ్య భూమిక పోషించాలని కోరారు. దళితుల పక్షాన తాను ఎప్పుడు అండగా ఉంటానని, దళితుల అభ్యున్నతికి జరిగే ప్రతి కార్యక్రమానికి తన పూర్తి మద్దతు ఉంటుందని అన్నారు.

# ఘనంగా మాజీ సిఎం సంజీవయ్య 103వ జయంతి



**మండవల్లి,మేజర్ న్యూస్:** 64ఏళ్ల క్రితమే దేశంలోనే మొదటి వృద్ధాప్య,వితంతు పించన్లను ప్రవేశపెట్టి,పేద ప్రజలకు అత్యధిక సేవలు అందించిన అత్యంత నిజాయితీపరుడు, త్యాగమూర్తి మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య అని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అసోసియేషన్ మండవల్లి అధ్యక్షుడు కొరపాటి శాంతరాజు,మాజీ అధ్యక్షుడు ఎల్.ఎస్.భాస్కరరావు,ఉపాధ్యక్షుడు పాగోలు అభిష అన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 103 వ జయంతి కార్యక్రమాన్ని మండవల్లి సెంటర్లోని బాబాసాహెబ్ విగ్రహంవద్ద అంబేద్కర్ అసోసియేషన్ మండవల్లి వారిఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో చాబత్తిన విజయ్,కొండపల్లి రవి వర ప్రసాద్,దాకరపు వినోద్ కుమార్,గోరింక గాంధీ,వట్టిప్రోలు సుధీర్,మెండ రాజేష్ ఇతరులు పాల్గొన్నారు.

సూర్య
పశ్చిమ గోదావరి
శుక్రవారం
16 ఫిబ్రవరి 2024


## రథసప్తమి సందర్భంగా సూర్యనారాయణ స్వామికి కళ్యాణం



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** తాడేపల్లిగూడెం ఏలూరురోడ్‌లోని వాసవి పంచాయతన క్షేత్రంలో ఉన్న తాడేపల్లిగూడెంలో ఉన్న ఏకైక సూర్య ఆలయంలో 16/2/23 శుక్రవారం రథసప్తమి సందర్భంగా ఉదయం 6:00 నుండి విశేషా అభిషేకాలు అనంతరం అర్చనలు అత్యంత వైభవంగా జరుగును. అనంతరం 10 గంటలకు శ్రీ సూర్యనారాయణ స్వామివారి కళ్యాణం జరుగును. కలియుగ ప్రత్యక్ష దైవం ,ఆరోగ్య ప్రదాత సూర్యనారాయణమూర్తి స్వామి వారిని దర్శించుకుని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని తాడేపల్లిగూడెం శ్రీ ఆర్యవైశ్య సంఘం కమిటీ వారు ఓ ప్రకటనలో తెలియజేశారు.

## ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి



**లింగపాలెం,మేజర్‌న్యూస్ :** లింగపాలెం మండలం పుప్పాల వారి గూడెంలో ఈనెల 13వ తారీకు మంగళవారం అర్ధరాత్రి కోడిపందాలు స్తావరాలపై దాడి చేసిన ధర్మాజీగూడెం పోలీసులు దాడి చేశారు.ఆ సమయంలో అక్కడే వున్న వ్యక్తి పరిగెడుతూ బావిలో పడి మృతి చెందినట్లు గ్రామస్తుల ఆరోపణ, మృతుడు చింతలపూడి మండలం బాలవారిగూడెంకు చెందిన రాయల రవి కుమార్(23)గాగుర్తించారు.మృతదేహాన్ని బావిలో గుర్తించి పోలీసులు,ఫైర్ సిబ్బంది బయటకు తీశారు.

## మార్చి 9న జాతీయ లోక్ అదాలత్




**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తం కుమార్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భవనము నందు కార్యదర్శి కె.రత్న ప్రసాద్,పర్మినెంట్ లోక్ అదాలత్ చైర్పర్సన్ ఎ.మేరీ గ్రేస్ కుమారి విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ మాట్లాడుతూ మార్చి 9వ తేదీన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని, ఈ జాతీయ లోక్ అదాలత్ నందు రాజీయోగ్యమైన అన్ని క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, వాహన ప్రమాద బీమా కేసులు, ఆర్బిట్రేషన్ ఓపీలు, చిట్ ఫండ్ కేసులు, బ్యాంకు లావాదేవీలు, కుటుంబ తగాదాలు తదితర కేసులను రాజీ చేయడం జరుగుతుందని తెలియజేశారు. జాతీయ లోక్ పదాలతో నందు 2059 కేసులను పరిష్కరించి రాష్ట్రంలో ఐదవ స్థానంలో నిలిచామని అలాగే ఈ జాతీయ ఒక్కదాలకు నందు 7,000 కేసులను రాజీయోగ్యమైన కేసులుగా గుర్తించడం జరిగిందని తెలిపారు.కక్షిదారులు ఈ అవకాశానికి ఉపయోగించుకుని కేసుల నుండి విముక్తి కాగలరని సూచించారు.పర్మినెంట్ లోక్ అదాలత్ చైర్ పర్సన్ ఎ.మేరీ గ్రేస్ కుమారి మాట్లాడుతూ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ప్రతిరోజు రాజీయోగ్యమైన కేసులలో ప్రీ సిట్టింగ్ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని,రాజీ పడదలుచుకున్న కక్షిదారులు నేరుగా కానీ, న్యాయవాది ద్వారా కానీ తమ యొక్క కేసుల వివరాలను సంబంధిత కోర్టులకు కానీ లేదా పర్మినెంట్ లోక్ అదాలత్ గాని సంప్రదించాలని కోరారు.



## టాటా మ్యాజిక్ యూనియన్ డ్రైవర్ల వితరణ

**కొయ్యలగూడెం,మేజర్‌న్యూస్ :** ప్రమాదానికి గురై ఆపదలో ఉన్న తోటి డ్రైవర్ కు టాటా మ్యాజిక్ యూనియన్ డ్రైవర్లు రూ.60,వేల 11 రూపాయలను అందజేసినట్టు కొయ్యలగూడెం టాటా మ్యాజిక్ ఫ్రెండ్స్ యూనియన్ అధ్యక్షులు వెలగల ధనరాజు, ధూళిపాల సత్యనారాయణ తెలిపారు. గాజువాక కు చెందిన టాటా మ్యాజిక్ డ్రైవర్ దామోదరంకు బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో అతనికి వైద్య ఖర్చుల నిమిత్తం డ్రైవర్ సోదరులందరూ కలిసి దామోదర్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఆపదలో ఉన్న డ్రైవర్ సోదరులను ఆదుకోవడానికి ముందుకు వస్తున్న ఆల్ ఆంధ్ర టాటా మ్యాజిక్ డ్రైవర్ సోదరులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ధనరాజు పేర్కొన్నారు.

## ఎన్నికల్లో సేవాదళ్ కన్వీనర్లు కీలక పాత్ర పోషించాలి



**పోలవరం,మేజర్‌న్యూస్:** బుట్టాయిగూడెంసొసైటీకల్యాణమండపంలో పోలవరం నియోజకవర్గం స్థాయి వైసిపిసేవాదళ్ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిధిలుగా శాసన సభ్యులు తెల్లం బాలరాజు,ఇంచార్జ్ తెల్లం రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసిపి సేవాదళ్ కన్వీనర్లుగా జగన్ మోహన్ రెడ్డి చక్కటి భాద్యతలు ఇచ్చారని రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మీవంతు పాత్ర మీరు పోషించాలానని కోరారు. పార్టీ తరుపున ప్రజలకు మరింత సేవ చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో వైసిపి సేవాదళ్ ఏలూరు జిల్లా రిజనల్‌కోఆర్డినేటర్ చినిమిల్లి వెంకట్రా యుడు, వైసిపి సేవాదళ్ ఏలూరు జిల్లా వైస్ ప్రెసిడెంట్ జినిగి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం' కొట్టు' హయాంలో దేవదాయ శాఖలో విప్లవాత్మక మార్పులు

### ఒకేసారి 20 కొత్త డిసి పోస్టులు మంజూరు

### భారీ గజమాలలతో ఘనంగా సత్కరించి కృతజ్ఞత చాటిన ప్రమోటెడ్ డీసీలు, ఏసీలు



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ దేవదాయ ధర్మదాయశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ ఆ శాఖలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారని ఆ శాఖకు చెందిన పలువురు సీనియర్ ఉన్నతాధికారులు పేర్కొన్నారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఒప్పించి ఆయనఅంగీకారంతో ఒకేసారి 20 డిప్యూటీ కమిషనర్ పోస్టులు కొత్తవి మంజూరు చేయించి అరుదైన రికార్డు నెలకొల్పారని వారు కొనియాడారు. ఇటీవల దేవదాయ ధర్మాదాయ శాఖలో డిప్యూటీ కమిషనర్లుగా, అసిస్టెంట్ కమిషనర్లుగా పదోన్నతులు పొందిన వారు గురువారం పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం క్యాంపు కార్యాలయంలో మంత్రి కొట్టు సత్యనారాయణను కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రిని వారంతా ఘనంగా సన్మానించారు.

భారీ గజమాలలతో, శాలువాలతో సత్కరించారు. ఆయా దేవస్థానాలు నుంచి తీసుకువచ్చిన స్వామి వార్లు, అమ్మవార్ల ప్రతిమలు, చిత్రపటాలను, ప్రసాదాలు అందజేశారు. వివిధ ఆలయాల నుంచి వచ్చిన వేద పండితులు, అర్చక స్వాములు వేద పఠనం, మంత్రోచ్చరణలతో ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవదాయ శాఖ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మంత్రి కొట్టు సత్యనారాయణ అనతి కాలంలోనే అనేకమైన సంస్కరణలు, విప్లవాత్మకమైన మార్పులతో శాఖకు మంచి గుర్తింపు తీసుకువచ్చారన్నారు. ప్రతి మంగళవారం క్రమం తప్పకుండా సమీక్ష సమావేశాలు, అర్చకులకు వేతనాలు పెంపు, దేవాలయాల ఆస్తులను పరిరక్షించేందుకు చట్ట సవరణ, పదోన్నతులు వంటి అనేక సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్నారన్నారు. ధార్మిక పరిషత్తును ఏర్పాటు చేసి రాష్ట్రంలో పెద్ద ఎత్తున ధర్మ ప్రచారం చేయడంతో పాటు మరోవైపు సుమారు 1400 కోట్ల రూపాయలు వ్యయంతో జీర్ణస్థితికి చేరిన ఆలయాల పునర్నిర్మాణం, కొత్త ఆలయాలు నిర్మాణం వంటి అభివృద్ధి చేయడం దేవాదాయ శాఖ ఔన్నత్యాన్ని పెంచిందన్నారు. రాష్ట్రంలోని ప్రధాన ఆలయాలను కొన్ని వందల కోట్ల రూపాయలతో సమగ్రంగా అభివృద్ధి చేస్తున్నారన్నారు. శ్రీశైలం దేవస్థానానికి చెందిన 4600 ఎకరాల భూములను పరిరక్షించి చరిత్ర సృష్టించారన్నారు. అటవీ, రెవెన్యూ శాఖల సమన్వయంతో శ్రీశైలం దేవస్థానం భూములను మంత్రి కొట్టు పరిరక్షించిన తీరు అందరికీ ఆదర్శమన్నారు. సి జి యఫ్, శ్రీవాణి ట్రస్టు నిధులతో రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఆలయాల నిర్మాణం చేపట్టిన ఘనత మంత్రి కొట్టుకే దక్కుతుందన్నారు. కొన్ని వేల ఆలయాలకు ధూప దీప నైవేద్యం స్కీం కింద అర్చకులకు ప్రతి నెల 5000 రూపాయలు చెల్లించేలా ఏర్పాటు చేశారన్నారు. దేవదాయ ధర్మాదాయ శాఖలో ఒకేసారి 20 డిసి పోస్టులను కొత్తగా మంజూరు చేయించడం చరిత్రలో ఎన్నడు జరగలేదన్నారు. అటువంటిది ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఒప్పించి ఒకేసారి 20 కొత్త డిప్యూటీ కమిషనర్ పోస్టులు మంజూరు చేయించి మంత్రి కొట్టు చరిత్ర సృష్టించారన్నారు.

కొత్తగా మంజూరైన 20 డిప్యూటీ కమిషనర్ పోస్టులలో అర్హులైన అసిస్టెంట్ కమిషనర్లకు పదోన్నతి కల్పిస్తూ డిప్యూటీ కమిషనర్లు గా నియమించారు. అలాగే డిప్యూటీ కమిషనర్లుగా అసిస్టెంట్ కమిషనర్లు పదోన్నతులు పొదడంతో వారి స్థానంలో గ్రేడ్ వన్ ఈవోలు గా, సూపరింటెండెంట్లుగా పనిచేస్తూ అర్హులైన వారికి అసిస్టెంట్ కమిషనర్లుగా పదోన్నతులు కల్పించారు. ఈ విధంగా అసిస్టెంట్ కమిషనర్ల నుంచి డిప్యూటీ కమిషనర్లుగా, గ్రేడ్ వన్ ఈవోలు, సూపరిండెంట్‌లు నుంచి అసిస్టెంట్ కమిషనర్లుగా పదోన్నతులు పొందిన వారు మంత్రిని కలిసి ధన్యవాదాలు తెలిపి సత్కరించిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ గా పదోన్నతి పొందిన మోపిదేవి దేవస్థానం కార్య నిర్వహణ అధికారి నల్లం చక్రధరరావు, డిప్యూటీ కమిషనర్ శోభారాణి, అన్నవరం దేవస్థానం జేఈవో విశ్వనాథరాజు, బాపట్ల అసిస్టెంట్ కమిషనర్ పానకాలరావు, గుంటూరు డిప్యూటీ కమిషనర్ మహేష్ రెడ్డి, ఇంకా పలువురు పదోన్నతి పొందిన డిప్యూటీ కమిషనర్లు, అసిస్టెంట్ కమిషనర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి

### 22 వేల కోట్లు బకాయిలు చెల్లించాలి

### తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నాలో పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ఐవి, లక్ష్మణరావు



**భీమవరం,మేజర్‌న్యూస్:** ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని,22 వేల కోట్లు బకాయిలు చెల్లించాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ఐవి,కె.యస్.లక్ష్మణరావులురాష్ట్ర ప్రభుత్వంను డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌ఉద్యోగుల జేఏసి ఇచ్చిన పిలుపులో భాగంగా ఈ రోజు భీమవరం తాలూకా స్థాయిలో తాలూకా కార్యాలయం కార్యాలయం వద్ద జేఏసి ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో వారు పాల్గొని ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో ముందుగా కృష్ణ ,గుంటూరు జిల్లా గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సికె.యస్ .లక్ష్మణరావు, ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎం ఎల్ సి ఇళ్ళ వెంకటేశ్వర రావు పాల్గొని మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం , ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిపక్షం లో ఉండ గా ఈ రాష్ట్ర ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా రాష్ట్ర ఉద్యోగ ఉపాధ్యాయులకు ద్రోహం చేసిందని ఇవ్వ వలసింది,హామీ ఇచ్చింది ఇవ్వకపోగా ఉద్యోగులు దాచుకున్న సొమ్ములు దాదాపు 22000 కోట్లు రూపాయలు వారికి ఇవ్వకుండా తన సొంత అవసరాలకు వాడుకుని ఉద్యోగుల అవసరాలకు ఇవ్వకుండా దొంగ లెక్కలు చెబుతుందన్నారు.11వ పిఆర్‌సినే పూర్తిగాఅమలు చేయకుండా 12వ పిఆర్‌సీఎ విధంగా అమలు చేస్తారని వారు ప్రశ్నించారు.మన బకాయిలు విడుదల అయ్యే వరకు అందరం ఐక్యం గా పోరాటం చెయ్యాలని మీ పోరాటానికి పిడిఎఫ్ యం.యల్.సిలు సంపూర్ణ మద్దతు తెలియజేస్తామన్నారు ఉద్యోగుల బకాయిలు విడుదల చెయ్యాలని,ఐ ఆర్ 30శాతం ఇవ్వాలని సి పి ఎస్,జిపిఎస్‌లనురద్దు చేసి ఒపిఎస్ పెన్షన్ అమలు చెయ్యాలన్నారు. తాలూకా జేఏసి చైర్మన్ వి.జానకి రావు అధ్యక్ష వహించారు.ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి బి.గోపి మూర్తి, ఎపిటీఫ్ జిల్లా అధ్యక్షులు జి ప్రకాశం,పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు ఎంవి సత్యనారాయణ, ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి సాయివర్మ, ఎపిటీఫ్ 1938జిల్లా ప్రధాన కార్యదర్శి రమణ,ఎన్ జి ఓ నాయకులు పెన్షనర్స్ నాయకులు కెకామరాజు,అప్పారావు, కె కుమార్ స్వామి సిహెచ్. పట్టాభిరామయ్య,సి హెచ్ కుమార్ బాబ్జీ,బి త్రినాథ్,జి రామకృష్ణ ప్రసాద్ మరియు తాలూకా స్థాయిలోని ఉద్యోగ ఉపాధ్యాయులు పాల్గొన్నారు 17వ తేదీన జరిగే తాలూకా స్థాయి నిరసన ర్యాలీ,ధర్నా,20వ తేదీన జిల్లా స్థాయి నిరసన ర్యాలీ,ధర్నాను జయప్రదం చేయాలని కోరారు

## 11వ డివిజన్‌లో టిడిపి ప్రజా సంకల్ప యాత్ర



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు 11వ డివిజన్‌లో టిడిపి కన్వీనర్ బడేటి రాధాకృష్ణయ్య(చంటి) ఆదేశానుసారం చోడేబాలు ఆధ్వర్యంలో ప్రజా సంకల్ప యాత్ర జరిగింది.ఇంటింటికి వెళ్లి పార్టీ మినీ మ్యానిఫెస్టో కరపత్రాలు అందచేశారు .ఈకార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొన్న టిడిపి రాష్ట్రకార్యదర్శి దాసరి ఆంజనేయులు పాల్గొన్నారు.

## కోటదిబ్బ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేత

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు 1వ పట్టణం లో గల కోటదిబ్బ సబ్ స్టేషన్‌లో వార్షిక మరామత్తుల నిమిత్తం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపదల చేయబడును.

ఈ సమయములో కోటదిబ్బ సబ్ స్టేషన్ పరిధిలో గల అగ్రహారం, అంబికా సెంటర్,కెనాల్ రోడ్ పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ జె.పి.బి నటరాజన్ ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించవలసినదిగా కోరడమైనది.

## వైసిపి ఎమ్మెల్యే,ఎంపి అభ్యర్థులను గెలిపించాలి



**పాలకొల్లు,మేజర్‌న్యూస్ :** 10వార్డ్ లక్ష్మీ నగర్‌కాలనీలో 2వ రోజు జగనన్నతో జనం గోపన్నతో మనం అనే పాదయాత్ర జరిగింది. పాలకొల్లు నియోజకవర్గం వైసిపి ఇన్చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు ఇంటింటికి తిరిగి వైసిపి పార్టీని గెలిపించాలని వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఆయనను గెలిపించాలని,నర్సాపురం పార్లమెంట్ అభ్యర్థి గూడూరి ఉమాబాల ఇరువురు ప్రజలను అభ్యర్థించారు, గడప గడప కు హారతులు పడుతు మహిళ ఆడపడుచులు ఆదరణ చూపుతుంటే చాలా ఆనందంగా ఉందన్నారు, రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన బడుగు బలహీన వర్గాలకు అగ్రవర్ణ పేదలకు ఎనలేని సంక్షేమ పథకాలను అందించారని, ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకునే వచ్చే ఎన్నికల్లో న్యాయం చేయాలని కోరారు, విద్య, వైద్యం అందించడం వైసిపి పార్టీ అందే వేసిన చేయి అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీకమిషన్ మెంబెర్ చెల్లె ఆనంద ప్రకాష్ పాలకొల్లు ఏఎంసి చైర్మన్ సాలా దేవి నరసయ్య వార్డ్ ఇంచార్జ్ చదవవాడ సల్మాన్ రాజు, స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పెద్దపాటి పెద్దిరాజు, రాష్ట్ర సేవాదళ్ సెక్రెటరీ బొడ్డు సుబ్బారావు, జిల్లా యూత్ అధ్యక్షులు కుచనపల్లి విన్సెన్ బాబు పాలకొల్లు టౌన్ యూత్ అధ్యక్షులు మానుకొండ శీను బాబు పాలకొల్లు పెద్ద గోపురం చైర్మన్ కోరాడ శ్రీనివాసరావు, వైసీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మించారు..మార్జిన్ మరిచారు..



**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్ :** రోడ్డు నిర్మించారు కానీ మార్జిన్ వేయడం మరిచారు. గ్రామాల్లోని సిసి రోడ్లు నిర్మిస్తున్నప్పటికీ కొన్ని ప్రాంతాల్లో మార్జిన్ వేయడం వేయడం లేదు. మండలంలోని మర్లగూడెం గ్రామంలో రూ. 5 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డు కి ఇరువైపులా మార్జిన్ వేయకుండ వదిలేశారు. గడపగడపకు మన ప్రభుత్వంలో జైన వారి గూడెం పంచాయతీకి రూ. 40 లక్షలు మంజూరయ్యాయి. అందులోని మర్లగూడెం కాలనీ సీసీ రోడ్డుకి రూ.5 లక్షలు కేటాయించారు. రూ.5 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు అసంపూర్తిగా ఉంది. గ్రామస్తులు రాకపోకలు సాగించేటప్పుడు వాహనాలన్న తప్పుకోవాలన్న తీవ్ర ఇబ్బందులకు గురికావలసి వస్తుంది. సీసీ రోడ్డు నిర్మాణం పూర్తయి రెండు నెలలు గడుస్తున్నా కాంట్రాక్టర్ మార్జిన్ వేయకుండా కనీసం పట్టించుకోక పోవడంతో స్థానికులు విమర్శిస్తున్నారు. రోడ్డు నిర్మాణంలో ఇరువైపుల మట్టి పోయవలసి ఉండగా నెలలు తరబడిన పోయటం లేదు. రోడ్డు నిర్మాణంలో నాణ్యత లోపం కనిపిస్తుందని పలువురు ఆరోపిస్తున్నారు. కాంట్రాక్టర్‌కి బిల్లులు తీసుకోవడం తెలుసు కానీ పూర్తిస్థాయిలో పనులు చేయడం తెలియదా అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుకి ఇరువైపులా మార్జిన్ లు వేసేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## డ్రైవింగ్ సమయాల్లో ఏకాగ్రతతో ఉండాలి

### ప్రతి ఒక్కరూ హెల్మెట్,కారులో సీటు బెల్ట్ ధరించాలి





**ఏలూరు,మేజర్‌న్యూస్:** ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ సమయాల్లో రోడ్డు, టాఫిక్‌పై తగిన ఏకాగ్రత, పరిశీలనతో వ్యవహరించినపుడే ప్రమాదాలను నివారించగలమని ఉప రవాణా కమిషనర్ ఎస్.శాంత కుమారి అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా గురువారం ఏలూరు పట్టణంలోని శాంతి నగర్ పోలీస్ బంకు వద్ద మోటార్ సైకిల్ హెల్మెట్ అవగాహనా ర్యాలీని ఆమె అడిషినల్ ఎస్.పి. సంధ్యా రాణి కలసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2030 నాటికి రోడ్డు ప్రమాదాలను సగానికి తగ్గించాలనే లక్ష్యంతో ప్రభుత్వాలు రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని, దీనిలో భాగంగా రవాణా, పోలీస్ శాఖల సమన్వయముతో ఈ ర్యాలీని ప్రారంభించామన్నారు. గత ఏడాది ఏలూరు జిల్లా రోడ్డు ప్రమాదాల గణాంకాల ప్రకారం 636 ప్రమాదాలు సంభవిస్తే, 284 మంది ప్రాణాలను కోల్పోగా, 617 మంది క్షతగాత్రులయారని తెలిపారు.అధిక శాతం ప్రమాదాలు మానవ తప్పిదాల వలన జరుగుతున్నాయని తెలియజేశారు.రోడ్డు ప్రమాదాలకు అధిక వేగం, ఏకాగ్రత లోపించడం, రెడ్ లైట్ సిగ్నల్ దాటడం, సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించకపోవడం, తప్పు పద్దతిలో ఓవర్ టెక్ చేయడం, మత్తు పదార్ధాలు సేవించడం, సెల్ ఫోన్ మాట్లాడటం, లైన్ డ్రైవింగ్ ను అనుసరించకపోవడం తదితర కారణాలు మానవ తప్పిదాలు కాగా రహదారి, వాతావరణ పరిస్థితులు ఇతర కారణాలుగా ఉన్నాయన్నారు. కొన్ని నివారణ చర్యలను పాటించడం ద్వారానే ప్రమాదాల సంఖ్యను, వాటి తీవ్రతను గణనీయంగా తగ్గించగలమన్నారు. ప్రయాణాన్ని ముందుగానే ప్రణాళిక ప్రకారం నిర్ణయించు కోవడం, వాహనాల మధ్య దూరం పాటించడం, ఐ.ఎస్.ఐ. ప్రమాణం కలిగిన హెల్మెట్స్ ఉపయోగించడం, వాహనాన్ని నడిపేటప్పుడు వాహన ఇండికేటర్స్ ఉపయోగించి, డ్రైవర్ తనయొక్క ఉద్దేశాన్ని స్పష్టంగా ఇతరులకు తెలియపరచడం తదితర నియమాలు పాటించినప్పుడే ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందన్నారు. ప్రతి ఒక్కరు ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరిస్తామని, ఎట్టి పరిస్థితుల్లో మద్యం సేవించి గాని, అధిక వేగంతో గాని ప్రయాణం చేయమని, రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ వాహనాన్ని నడుపుతానని, సురక్షిత ప్రయాణంలో నేను కూడా భాగస్వామి అవుతానని ప్రతిజ్ఞ చేయాలని ఆమె కోరారు.

ఈ కార్యక్రమంలో ఉప రవాణా కమిషనర్ ఎస్.శాంత కుమారి, అడిషినల్ ఎస్.పి. సంధ్యా రాణి, ఏలూరు డిఎస్పీ శ్రీనివాస్, మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్లు కె.వి.ఎస్.ప్రసాద్, జి.ప్రసాదరావు, రహదారి భద్రత వైద్యురాలు జి.మౌనిక, సివిల్, ట్రాఫిక్ పోలీస్ అధికారులు, పట్టణంలోని వాహన డీలర్స్, రవాణా, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏలూరు డి3 సెక్షన్‌లో విద్యుత్ సరఫరా నిలిపివేత

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు డి3 – ఏలూరు సెక్షన్ పరిధిలో ఉన్న 33/11కెవి వట్లూరు, శాంతినగర్ సబ్ స్టేషన్ మరమ్మతుల నిమిత్తం సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న ఫీడర్‌లకు శుక్రవారం ఉదయం 8. గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది.సత్రంపాడు,శాంతినగర్,ఎంఆర్ సికాలనీ,విద్యుత్ కాలనీ, ఫిరంగులదిబ్బ, కలెక్టర్ బంగ్లా, ఇండస్ట్రియల్‌ఏరియా,ఆర్‌టిసి కాలనీ,వట్లూరు,సీతారామపురం ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ జె.పి.బినటరాజన్ఒకప్రకటనలో తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించవలసినదిగా కోరారు.